

# సాహిత్యధార

(జువ్వాడి గౌతమరావు స్వీయ రచనలు)



సంకలన కర్త : డా. వెల్చాల కొండలరావు



Juvvadi with Sarabhaiah



Juvvadi with Gunturu Seshendra Sharma



Juvvadi with K.S. Sharma, IAS



Juvvadi with Ramanarayan, IPS



Juvvadi with Sampatkumara



Juvvadi with Suprasanna



Juvvadi with Anumula Krishnamurthy



Juvvadi with Ramakoti Shastry



Juvvadi with Pavani Shastri



Kondal Rao, Vishwanadha & Juvvadi

# సాహిత్యధార

## (జువ్వాడి గౌతమరావు స్వీయ రచనలు)

సంకలన కర్త

**డా. వెల్చాల కొండలరావు**

ప్రచురణ

**సిస్టర్ నివేదిత ఫౌండేషన్ వారి**

**విశ్వనాథ సాహిత్య పీఠం**

11-4-654/3, Red Hill, Lakdi-ka-pul, Hyderabad - 500 004.
Ph : 23396358/23305134

# SAHITYA DHARA

(Selected works of Juvvadi Gautama Rao)

First Published : May, 2007

**Editor : Dr. Velchala Kondal Rao**

Price : Rs. 200/-     $ 10

For Copies :

**VISWANATHA SAHITYA PEETHAM**

**Sister Nivedita Foundation**

11-4-654/3, Red Hill, Lakdi-ka-pul,
Hyderabad - 500 004.
Ph : 23396358/23305134

**M/s. VISALANDHRA BOOK HOUSE**

4-1-435, Bank Street, Hyderabad - 500 001
All its Branches in A.P.
&
All other leading Book Shops

**Printed at :**

**PARTHASARATHI PRINTERS**

Nallakunta, Hyderabad.
Phone : 55108206 / 9246508206



పార్వతీ పరమేశ్వరులనీ
లక్ష్మీనారాయణులనీ
సీతారాములనీ మనం ఆరాధించే
వారిని మనం ఎప్పుడైనా చూశామా?
అంతకన్నా మిన్నగా
ఆత్మలో ఆత్మగా,
బ్రతుకులో బ్రతుకుగా,
కష్టసుఖాలలో, వెలుగునీడల్లో
ఒకరి వెంట ఒకరుగా, ఒకరితో మరొకరిగా
గౌతమరావు వెంటనడుస్తూ
ఆదర్శగృహిణిగా నిర్మలమనస్వినిగా
ఆత్మస్వరూపిణిగా
ఆయనకు ఉత్సాహ, ప్రోత్సాహాలనందించిన
సహధర్మ చారిణి, సహకర్మచారిణి
**శ్రీమతి కౌసల్యమ్మకు**

కానుకగా....



# జువ్వాడి గౌతమరావు

"నిజమునకు భావుకుండని
సృజనన్ బదివేల మంది నెవ్వడొ యొక్కం
డు జనించు, మెఱయు వానికి
రజనీ పతికాంతి భ్రూభరమ్ముపుడపుడై -

వారిలో నొక్కరుండు జువ్వాడి వంశ
రజని కాంతుండు గౌతమరావనంగ
కవికి నట్టిడు నొక చెలికాడు దొరకు
తొలుతటి జనుస్సు లందలి చెలిమికాడు.

- విశ్వనాథ సత్యనారాయణ

# విషయ సూచిక


సంపాదకీయం 7

## వ్యాసాలు

విశ్వనాథ కవితావైభవం 9
రామాయణ కల్పవృక్షము 37
రామాయణ కల్పవృక్షము - నేను 42
గురజాడ కవి? 48
ఏ కవిని ఎందుకు ప్రేమిస్తాం?..అనుభూతిని అడగండి 53
'ఒక విమర్శ' 59
పత్రికారచన - సాహిత్యము 61
వ్యవహారభాష - వ్యాకరణము 75
లోలోపలి ఆలోచన - 1 82
లోలోపలి ఆలోచన - 2 85

## సాహిత్యధార

విమర్శలలో దోషములు 90
రాయప్రోలు వారి పాండిత్యమెంత...? 94
దాశరథి కవిత్వమేనా యిది? 101
'ప్రతాప రుద్రీయము' గొప్ప నాటకము 107
విమర్శకుని అజ్ఞానం క్షమించరానిది... 116
ఇంగ్లీషు అంతర్జాతీయ భాషా? 121
వ్యాకరణము మీద కోపమెందుకు? 132
సాహిత్యంలో సంఘాలు ఎందుకు? 137
దూషణ ఉన్న చోట ప్రతిదూషణ ఉంటుంది 143
సాహిత్య దృష్టే ముఖ్యం 147
సాహిత్య చర్చ మొండి కత్తుల యుద్ధం కాదు 151

## పీఠికలు

ఆత్మీయత 153
అధ్యక్షవచనము 155
తనమాట 159

## ప్రసంగ వ్యాసం

విశ్వనాథవారి నవలలు - వాని వైశిష్ట్యము 164

## సమీక్షలు

ఏకవీర 186
బహురూపి 191
ఆనందీబాయి 201

## అనువాద కథలు

విరోధులు 208
పాపజీవి 225
బాలచంద్రుడు 235
పశువు 267
సఫేద్ కాలర్‌వాలా 276

## సంస్కృతానువాదం

'మృచ్ఛకటికము' అనువాదం నుంచి
మచ్చుకు కొన్ని ఉదాహరణలు 280

## ఉత్తరాలు

ధర్మారావు పాత్ర కొన్ని అనౌచిత్యాలు 284
21-9-92న చేరాకి జువ్వాడి గౌతమరావు రాసిన ఉత్తరం 299
31-10-92న చలసాని ప్రసాద్‌కి జువ్వాడి గౌతమరావు రాసిన ఉత్తరం 303
సంపత్‌కుమారాచార్యకు గౌతమరావు రాసిన ఉత్తరం 307

## ఆంగ్ల, హిందీ రచనలు

Politicians and Don't knows 311
Conscience : Alert Versus Frozen 313
Tagore - Two Views 315
Letters to his nephew Ramana 322
एकवीरा : समीक्षा 327

సంపాదకీయం

# వాడి రచనల జువ్వాడి

'సాహిత్యధార' అన్న ఈ పుస్తకం పేరు వినగానే సీనియర్ పాఠకులకు 'జయంతి' పత్రికలో 'సమవర్తి' వంటి పేర్లతో జువ్వాడి గౌతమరావుగారు నెలనెలా నిర్వహించిన శీర్షిక గుర్తుకొస్తుంది. నిజమే... ఆనాటి 'జయంతి,' 'జనశక్తి,' 'కల్పన,' 'సాధన' వంటి పత్రికలకు సంపాదకుడిగా, కాలమ్నిస్టుగా ఉన్న జువ్వాడి గౌతమరావుగారి రచనలే ఇవి. నెలనెలా ఎంతో మంది పాఠకులు ఎదురుచూసిన ఆనాటి విశిష్ట రచనలే.

జువ్వాడిగౌతమరావుగారు పలురంగాల్లో ఆరితేరినవారు. ఆయన సోషలిస్టు. రామ్‌మనోహర్‌లోహియా అనుచరుడు. ఆనాటి సోషలిస్టు హేమాహేమీల చేత మంచి వక్తగా, అనువాదకునిగా గుర్తింపబడినవాడు. తెలంగాణా పోరాటంలో పాల్గొన్న అలుపెరగని సమర యోధుడు. ఔరంగాబాదు జైలునుంచి తప్పించుకొని చాందా క్యాంపులో ఆనాటి వీరులతో సహచరించి హైదరాబాదు నిజాంను కలవరపరచిన ధీరుడు. విశ్వనాథ కవితావైభవం పట్ల సమ్మోహితుడై తనగళంలో, స్వరంలో తెలుగు పద్యం కమనీయతని ఆవిష్కరించినవాడు. రామాయణకల్పవృక్షనందనవనంలో తాను విహరిస్తూ విశ్వనాథ అభిమానుల్ని విహరింప చేస్తున్నవాడు. విశ్వనాథకు జన్మజన్మల చెలిమికాడు. సంప్రదాయాన్ని విశ్వసిస్తూ తనని 'విశ్వనాథ కావ్యగాయకుడిలా' మలచుకొన్న రసపిపాసి. ఆ క్రమంలో ఆయన ఎన్నో సభల్లో ఆ మహాకావ్యాన్ని తాత్వికులకు వేదాంతసారంగా, లాక్షణికులకు సర్వకావ్యలక్షణసారంగా, లౌకికులకు లోకవృత్త సూక్ష్మాంశదర్శనంగా, రసికులకు ఆనందరసోపనిషత్తుగా విశదీకరించి సభికుల హృదయాలపై చెరగని ముద్ర వేసినవాడు.

విశ్వనాథ నవలల్లో అంతర్లీనంగా సాగే 'స్పర్శ' తత్వాన్ని నిరూపించిన జువ్వాడి, తన 'సాహిత్యధార' ద్వారా పలు సాహిత్యాంశాలను స్పృశించారు. ఇంగ్లీషు కొలబద్దతో తెలుగు సాహిత్యాన్ని, తెలుగు కొలబద్దతో ఇంగ్లీషు సాహిత్యాన్ని కొలవడం ఎంత మూర్ఖత్వమో చర్చించారు. అపశబ్దాలు, దుస్సంధులు, కృత్రిమ వాక్య నిర్మాణాలు, విజాతీయ పద ప్రయోగాలపై దుమ్మెత్తి పోశారు. ఏ లక్షణాలు చూసి నన్నయ, తిక్కనలను కవులని పేర్కొన్నామో, అందుకు వ్యతిరేక లక్షణాలు ప్రదర్శించిన వారెంతటివారైనా వారిని కవులనో, మహాకవులనో ఎలా పిలుస్తామంటూ మౌలికమైన

ప్రశ్నలులేవనెత్తారు. తప్పులు రాసి గ్రంథాల్ని ప్రచురించిన బడా కవుల్ని కూడా ఆయన వదల్లేదు. వైతాళికులుగా కీర్తిపొందిన రాయప్రోలు వారి పాండిత్యమెంతో కూడా చర్చకు తెచ్చారు. దాశరథి తన కవిత్వానికి 'వేమనత్వ'మాపాదించుట ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తెలుగులో గొప్ప నాటకము "ప్రతాపరుద్రీయము" ఎలాగయిందో చర్చించారు. అప్పట్లో ఆంగ్లశబ్దాలు దొర్లకుండా తెలుగులో రచనలు చేయలేని వారిని నిలదీశారు. విమర్శకుల అజ్ఞానాన్ని తూర్పార బట్టారు. 'ఇంగ్లీషు భాష' ఎందుకు అంతర్జాతీయ భాష కాదో నిరూపించారు. సాహిత్యంలో సంఘాల కారణంగా నష్టపోతున్నది సాహిత్యమే నన్నారు. అసమర్థులే సంఘాల నాశ్రయిస్తారు కాని సమర్థులు వాటికి అతీతతంగా నిలుస్తారని నిగ్గు తేల్చారు. ఇవన్నీ ఆయన అప్పట్లోనే చర్చకు తెచ్చారు. 'జయంతి' పత్రిక వస్తోందంటే "సాహిత్యధార"లో ఏం రాశారో అని పాఠకులు ఎదురుచూసేలా, పత్రిక కోసం పరుగులు తీసేలా చేశారు. వీటిని సంచలనాలకోసం కాదు... పతనమైపోతోన్న విలువల పట్ల ఆర్తితో చేశారు.

జువ్వాడి అనువాదాలు ఆయన సమాజనిష్ఠకు, సృజనాత్మక ప్రతిష్ఠకు నిదర్శనాలు. వస్తుగతంగా, శిల్పపరంగా వైవిధ్యమైనవి. కలకాలం నిలవగలిగే మూల రచనల నెన్నుకొని వాటిని వారు తెలుగు పాఠకులకందించారు. ఇక ఉత్తరాల విషయంలో ఆయన సంజీవ్‌దేవ్ వంటివారు! అవి పండిట్‌జవహర్‌లాల్ నెహ్రూ ఇందిరాగాంధీకి, సంజీవ్‌దేవ్ వారి మిత్రులకు రాసిన ఉత్తరాలలాంటివి. అర్థవంతమైన భావాలను అందమైన భాషలో అందించినవి.

గౌతమరావుగారు రచయిత, విమర్శకుడు, సంపాదకుడు, కావ్యగాయకుడు, రాజకీయ యోధుడు, ఆలోచనా శీలి, అన్నిటికీ మంచి ఏ ఇజాలకూ లొంగక, ఏ భావజాలాలకు కట్టుబడక కల్మషం లేని సాహితీ విరివనంలో తనినితాను నిలదొక్కుకొని ప్రతినిముషం నిష్కళంకంగ, నిరాడంబరంగ, నిజాయితీకి నిదర్శనంగా జీవిస్తోన్న అచ్చమైన, స్వచ్ఛమైన మనస్వి, తేట తెల్లని తేజస్వి, నిజాన్ని ఇజంగా మార్చుకొన్న యశస్వి.

జువ్వాడి గౌతమరావు భావనా ప్రపంచంలోకి మిమ్మల్ని మనసారా స్వాగతిస్తూ.

**- డా. వెల్చాల కొండలరావు**

సంకలన కర్త

# విశ్వనాథ కవితావైభవం

## కవిసమ్రాట్ విశ్వనాథవారి కమనీయ పద్యాలకు రమణీయ వ్యాఖ్య

కౌసల్య ముక్తి కాంతా సమానాకార
　　నలి సుమిత్ర యుపాసనాస్వరూప
విజయరమాకార వినయాంబుధి సుమిత్ర
　　కై కేయి మధుసామగానమూర్తి
కౌసల్య నవశరత్కాలమందాకిని
　　సితపుండరీకంబు శ్రీసుమిత్ర
మందార పుష్పంబు మహిళామణి సుమిత్ర
　　కై కేయి నునునల్ల కల్వపూవు

ధర్మకామంబు లీరెంట దశరథుండు
ముగురు భార్యలందును రసమూర్తులందు
నమృత సౌఖ్యానుభూతి నధ్యయన సుఖము
తీర్థభోగ సుఖమ్ము సిద్ధింప గనియె.

దశరథునకు ముప్పురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఇది అందరకు తెలిసిన విషయము. రామాయణ కల్పవృక్షములో మొదటి సారిగా వీరి స్వరూప మీపద్యములో చెప్పబడినది. కల్పవృక్షము వాల్మీకమున కనువాదము కాదు. అనువాదమని చెప్పువా రనేకు లున్నారు. వారు వాల్మీకి రామాయణమును చదువక పోవచ్చును. కల్పవృక్షమునైన చదువక పోవచ్చును. రెండింటిని చదువకపోవచ్చును. వాల్మీకిలో ఈ ముప్పురిని గురించిన వర్ణన యిట్లు లేదు. ఒక్క ఈ విషయములోనే కాదు. అన్ని విషయములలోను కల్పవృక్షము స్వతంత్ర కావ్యము.

కౌసల్య పట్టపురాణి. కైకేయి రాజునకు ప్రేమస్థానము. ఇరువురి మధ్య సుమిత్ర. గమనించవలసిన యంశ మేమనగా - కవి సుమిత్రను కౌసల్యతో కలిపి యొకసారి కైకేయితో కలిపి యొకసారి చెప్పుచున్నాడు. కౌసల్య ముక్తికాంత వంటిది. సుమిత్ర

ఉపాసనాస్వరూప. కౌసల్య శ్రీరామచంద్రుని జనని. ఉపాసనా స్వరూపుడైన లక్ష్మణుని సుమిత్ర కన్నది. ఇది యెప్పుడో భవిష్యత్తులో జరుగబోవు విషయము. వారియం దా యా లక్షణములు కవి మొదట నిక్షేపించు చున్నాడు. కైకేయి సామగానమూర్తి. పరమభాగవత శేఖరుడైన భరతు డామె కొడుకు. రామలక్ష్మణు లొక జంట. భరత శత్రుఘ్ను లొకజంట. భరతుని జంటయైన శత్రుఘ్నుడు విజయమునకు, వినయమునకు ప్రతీక. 'ఒక కౌసల్యకు దోడుగా నగుటయందో సర్వసాకేత బందుకదంబాకృతి గాగనై మనుటయందో యన్నకు న్నాకు నొత్తుక నెయ్యంబిడు పుత్రులం గనుటయందో పేరు సార్థక్యమౌ నకలంకాత్మ సుమిత్ర యీ జనని క్షీరాంభోధి గంభీరయున్' ఇది ముందెప్పుడో భరతు డనుమాట. కాని మొదటనే ముప్వురి రాణుల లక్షణములు చెప్పబడినవి. ముక్తికాంతా సమానాకారయైన కౌసల్యయందు దశరథుడు ఐహిక సుఖానుభూతికి మించిన అమృత సౌఖ్యాను భూతిని పొందుచున్నాడు. ఉపాసనా స్వరూపయైన సుమిత్రయందు అధ్యయన సుఖ మాయనకు కల్గుచున్నది. సామగానమూర్తియైన కై కేయి యందు ఇంద్రియాతీతము కాని తీర్థ భోగ సుఖము దశరథుడు పొందును.

ఈ ముప్వురిని గూర్చి మరి మూడుమాట లున్నవి. నవశరత్కాల మందాకిని కౌసల్య. ఒడుదుడుకులు లేకుండ స్వచ్ఛముగా శాంతముగా ప్రవహించునది. ఒండు విరిగి తేరుకొన్న నీరము. ఆమెతో నున్న సుమిత్ర సితపుండరీకము; తెల్లని తామరపూవు. కైకేయియో నునునల్లకల్వపూవు. రాజు కంటికి డాగు రేకుల తళత్తళ కాటుక. అక్కడి సుమిత్ర ఎఱ్ఱనిమందారము. ఈ సుమిత్ర సత్త్వరజోమూర్తి. కౌసల్య సత్త్వ మూర్తి. కైకేయి తమోమూర్తి. ఇది వస్తుధర్మమును గూర్చిన వర్ణన. వట్టిరూపమును గురించిన వర్ణన కాదు.

రామాయణ కల్పవృక్షములో విశ్వనాథవారు కైకేయిని మలచిన తీరే విచిత్రము. కైకేయికి రామునియం దమితమైన ప్రేమ. అతనికి చాపవిద్యను శిక్షించిన దామె.

'పటుబాహాపటుమూర్తి స్వామి ధనురభ్యాసంబు
నిత్యంబు సే
యుటయున్ గైకయి వచ్చి చూచుటయు'

‘తనవి ల్లేగతి బట్ట నమ్ము నెటు సంధానింప గైకేయి శా
సనమే శాసన మా రఘూత్తమునకున్’
‘ఎలమిన్ తా నిది వేళపాళ యని లే దెల్లప్పుడున్ రామచం
ద్రులు తానున్ దనకార్ముకంబు వడిజేరున్ గైకయీ
సౌధభూముల’

పటువైన రామునకు కైకేయి ‘వజ్రపుంఖితమైన వాలుటమ్ము’ను బిక్షగా వెట్టినది. అది చూచి -

‘మొగమున నింతయై మురిసిపోయెను రాముడు కైక
కన్నులం
దిగము మఱింత యింతయయి యేళ్లలు వాఱె
దదంతరంతర
స్థగిత రఘూద్వహప్రవిలసచ్ఛిశుమూర్తి మఱింత
యింతయై
జగములు పట్టరాని యొక సాహస దీర్ఘతనుత్వ
మొప్పగన్.’

వారిరువురును పరస్పరము ఒకరినొకరు బాగుగా నెఱుగుదురు. ఈ రాముడు భవిష్యత్తులో దైత్యసంహార గాథా పాండిత్య సముద్ర మూర్తి కాగలడని కైక విశ్వాసము. ఆ విశ్వాసముతో నతనికి చాపవిద్య గరపుచున్నది. ఆ విశ్వాసముతోనే యతనికి వాలుటమ్ము భిక్షగా పెట్టినది. ఆ విశ్వాసముతోనే యతని నడవికి పంపించినది. కైకేయికి కావలసినది భరతుడు రాజగుట కాదు. రాము డడవి కేగుట. ఆ రామునకు గూడ కావలసిన దదియే. అతని నడవికి పంపించుటలో కైకేయి అపనింద పడినది. దుఃఖపడినది. దూషింపబడినది. విధవయైనది. అన్నియు నోర్చినది కాని వనమున కేగవలయునన్న రాముని వాంఛను సఫలము చేసినది. ఊరక మంధర బోధనలకు లొంగి రాము నడవికి పంపించినది కాదు. వట్టిమాటలకు మనస్సు మార్చుకొనెడిదైనచో మరల దశరథుని మాటలకు మారవచ్చును. సుమంత్రుని మాటలకు మారవచ్చును. వశిష్ఠుడు చెప్పినప్పుడు వినవచ్చును. కాదు రాజు భరతుడే కానిమ్ము రామచంద్రుని అయోధ్యలో నుండ నిమ్మన్నప్పుడంగీకరింపవచ్చును. అతడడవి కేగ వలయునన్న

పట్టుదల యేమి? అకస్మాత్తుగా కైకేయి బ్రతుకులో కలిగిన ఈ మలుపునకు సమాధానము మరొకవిధముగా కుదురదు. ఈ వనవాసము రామచంద్రుడు కైకేయి ఇద్దరు కలిసి వేసిన పథకము. రాము డడవి కేగునప్పుడు ఇది కైకేయి యన్నమాట -

“.... పోవోయి నీ

వనముల్ నా కొడు కిందు రాజగును నీ బాహాధనుః

క్రూరమా

ర్గణముల్ చేయు నుపద్రవంబున మహాకాంతారముల్

ఘోషిలున్”

మహాటవులలో రాముని బాణములు చేయు నుపద్రవము లేమో కైకేయికి తెలియును. రామచంద్రునికి తెలియును. రామునకు బదులు తాను వన మేగెదనని భరతుడని నాడు.

‘అనినం గైకయి యిట్లనెన్ దగుదురా యన్నా! మరీ వేగి

కా

నన మేమౌదువు రామచంద్రు డనినన్ బ్రధ్వాంతుతేజో

వినూ

తన నారాయణమూర్తి శాసితసమస్తప్రాణి నీ వేగుటా

తని దౌ యేగుట యెక్కడా? భయసముద్రంబయ్యె నీ

మాటలున్’.

ఇది విశ్వనాథవారి కైకేయి. ఈ కైకయందు రాముడు సర్వదా కృతజ్ఞుడు. ఇది మరింత వివరముగా వ్రాయవలసిన విషయము.

2

ప్రభుమేనిపై గాలిపై వచ్చినంతనే

పాషాణ మొకటికి స్పర్శవచ్చె

ప్రభుకాలిసవ్వడి ప్రాంత మైనంతనే

శిల కొక్కదానికి చెవులు కలిగె

ప్రభుమేని నెత్తావి పరిమళించినతోన

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=544**